5

# పెద్దల నియామక కార్యక్రమం

ఇక్కడ ఇయ్యబడిన ఆరాధన కార్యక్రమం ఇదివరకు నేను ఎన్నో సంఘాల్లో అనుసరించాను.[1]

### కార్యక్రమమునకు ముందు

నియమింపబడు పెద్దలు వారి భార్యలు ముందు వరుసలో కూర్చోవాలి.

### ప్రారంభ పాట మరియు ప్రార్థన

**సహవాసానికి సంబంధించిన పాటలు**

**ప్రభు బల్లారాధన**

**చందా**

### ప్రారంభ విషయాలు మరియు ప్రార్థన

బోధకుడు నిలువబడి కార్యక్రమాన్ని ఉద్దేశం దీనికిగల వాక్యాధారాన్ని వివరిస్తాడు. దీన్ని ఇలా చెప్పవచ్చు: "ఈ రోజున మనం దేవున్ని ఆరాధించేందుకు, ఒకరితో ఒకరం సహవాసం కలిగి యుండేందుకు ఇక్కడ కూడియున్నాము. ఆ సహవాసాన్ని ఇప్పటికే కలిసి పాటలు పాడడం, కలిసి ప్రార్థించడం, కలిసి బల్లారాధనలో పాల్గొనడం ద్వారా ఆనందించాము. ఇప్పుడు సహవాసం యొక్క మరో రూపాన్ని చూస్తున్నాము, అది సంఘమంతా కలిసి పెద్దలను నియమించి కూడికలో ఆనందించడం."

కూడికలో దేవుని ఆశీర్వాదముల నిమిత్తం ప్రార్థన చేయాలి. (సంఘంలో ఎవరైనా పెద్దలుంటే, వారిలో ఒకరు ఇది చేయవచ్చు.)

**పాట**

### పెద్దల బాధ్యతలను చెప్తూ ప్రోత్సాహకర మాటలు

పెద్దల పని బాధ్యతను గురించి సువార్తికుడు బోధిస్తాడు.

పెద్దల పనిని గురించిన వాక్యభాగములు ఇతరులు చదువుతారు. ఇందులో ఇవి ఉండవచ్చు:

> అపొస్తలుల కార్యములు 20:17, 28; 1 పేతురు 5:1-4; 1 తిమోతి 3:1-7
> తీతు 1:5-9; హెబ్రీయులకు 13:7, 17
> యెహెజ్కేలు 34:1-10; యోహాను 10:11-18

**పాట**

**పెద్దల నియామకం**

(సంఘంలో ఇదివరకే పెద్దలుంటే, వారు మొదట పరిచయం చేయబడాలి.)

పురుషులు పెద్దలుగా నియమింపబడాలని మరియు, వారి భార్యలు పరిచయం చేయబడతారు. వారు పరిచయం చేయబడుతుండగా, వారు ముందుకు వచ్చి సంఘం వైపు తిరిగి నిలుచుంటారు. పరిచయం తరువాత వారి భార్యలు తిరిగి కూర్చుంటారు.

సంఘం లేచి నిలబడుతుంది.

క్రొత్తగా ఎన్నిక అయిన పెద్దలు దీనికి ప్రతిస్పందిస్తారు:

> "ఈ సంఘం చేత పెద్దలుగా ఎన్నిక చేయబడిన మీరు మీ సామర్థ్యం కొద్ది, దేవుని సహాయంతో మీకియ్యబడిన బాధ్యతను నమ్మకంగా నెరవేరుస్తామని వాగ్దానం చేస్తున్నారా? ఈ స్థానంలో నున్న బాధ్యతను పూర్తిగా ఎరిగి సంఘానికి పెద్దలుగా ఉండేందుకు అంగీకరిస్తున్నారు?"[2]

నూతన పెద్దల విషయమై సంఘస్థులు కూడా తీర్మానం చేయాలి. అవసరమైనప్పుడు వారి సమ్మతిని తెలియపరుస్తూ తమ చేతులను ఎత్తమని సంఘస్థులకు చెప్పండి. తరువాత వారితో ఇలా చెప్పండి,

> "మీ ఎదుటనున్న ఈ మనుష్యుల పని దేవుని వాక్యంతో పొందికగా యున్నంత కాలం వారి పనిని కఠిన తరం చేయకుండా సులభతరం చేస్తూ వారి మాట విని వారికి లోబడియుండి మీ శాయశక్తులా వీరికి సహకరించేందుకు వాగ్దానం చేస్తున్నారా?"

**నూతన పెద్దల కొరకు మరియు నిమిత్తం ప్రార్థన**

**పాట**

సంఘమంతా నిల్చుని యుండుగానే ఒకరి చేతులు ఒకరు పట్టుకునే "వరదీసిన కత్తులు మీరే – స్థిరదైవ సేవకులారా" అను పాట పాడతారు.

**నూతన పెద్దల ప్రతిస్పందన**

సంఘం కూర్చుంటారు. (సంఘంలో ఇది వరకే పెద్దలుగా సేవలందిస్తుంటే, వారిప్పుడు నూతన పెద్దలకు స్వాగతం పలుకుతారు.)

నియమించబడిన నూతన పెద్దలందరూ తలో మాట చెప్తారు.

**ముగింపు మాటలు**

(సంఘంలో ఇది వరకే పెద్దలుంటే వారు కొన్ని మాటలు చెప్పవచ్చు.)

సువార్తికులు ముగింపు మాటలను చెప్తారు. నూతన పెద్దల మీద సంఘం "ఎలా చేతులు ఉంచాలన్న" విషయమై అతడు సూచించవచ్చు: "మనం అద్భుత శక్తులను ఆపాదించేందుకు చేతులుంచడం లేదు కానీ, వీరికి ప్రోత్సాహం, బలం, ఆత్మ విశ్వాసాన్ని అందించేందుకు –

వీరి మీద చేతులుంచుతున్నాం, కరచాలనం, హత్తుకోవడం, భుజం తట్టడం ద్వారా 'మీకు మేమున్నాం, మిమ్మల్ని ప్రేమిస్తున్నాం' అని మీరు చెప్పవచ్చు."

**క్లుప్తంగా ఆహ్వానం**

**ఆహ్వాన పాట**

**ముగింపు పాట మరియు ప్రార్థనా**

---

## పరిగణించదగ్గ కార్యనిర్వహణ ఆలోచన

నేను, నా భార్య అర్కనాస్‌లోని జుడ్సోనీయాలో ఉంటున్నప్పుడు, అక్కడి బోధకుడు గ్లెనే పేస్ ఎన్నో ఆసక్తికర కార్యక్రమాలను నిర్వహించేవారు. కూడిక ముందే ఎన్నికయిన వారిని వేదిక మీద కుర్చీలు వేసేవారు. కార్యక్రమంలో వారిని పరిచయం చేస్తూ వేదిక మీదకు ఆహ్వానించే వారు తరువాత ఇతరులను పైకి రమ్మని వారు పెద్దల భుజాల మీద చేతులుంచి ప్రార్థన చేయమని అడిగేవాడు. (పెద్దలకు బాగా పరిచయం, అనుబంధం ఉన్న వారిని ఇలా చేసేందుకు రమ్మనే వారు.) ఒకరి తరువాత ఒకరికి ప్రార్థన చేసిన తరువాత కూర్చునే వారు.

నేను మా సంఘంలో పెద్దగా ఎన్నిక అయినప్పుడు నా తండ్రి (పెద్దగా అనేక సంఘాల్లో పని చేసిన వ్యక్తి) నా వెనుక పిలువబడి నా కోసం ప్రార్థించారు. అది నన్ను కదిలించింది. తరువాత సంఘంలో డీకన్లను ఎన్నుకున్నప్పుడు నాకిష్టమైన వ్యక్తి విషయంలోనూ నేను అదే చేశాను. సహోదరుడు పెస్ యొక్క విధానాన్ని నేను సిఫారసు చేస్తాను.

---

సూచనలు

[1]పాల్గొను వారికందరికీ కార్యక్రమ వివరాల పత్రాలను అందించవచ్చు. ఇందులో ప్రకటనలు చేర్చబడలేదు. ప్రకటనలు ఏమైనా ఉంటే వాటిని కూడా చేర్చవచ్చు. [2]ఈ తీర్మానముల గురించి పెద్దలకు ముందే చెప్పండి తద్వారా ఎప్పుడు ప్రతిస్పందించాలో వారికి తెలుస్తుంది. మర్యాద క్రమంగా అవును అని చెప్పడమే సరియైన సమాధానం అని చెప్పండి.